Cell : 9391176348

सहकार संरक्षण सामिति

సహకార సంరక్షణ సమితి

**Co-operative Movement Protection Council**

STATE CONVENING COMMITTEE ANDHRA PRADESH

H.No. 1-10-134/1 (3), Mayur Marg, Begumpet, Hyderabad - 500 016, A.P. Ph. 27768911.

To
The Editor

తేది : 21-01-2006

# సత్యాగ్రహము

22-01-06 మరియు 23-01-06

స్థలము : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ ఆవరణ (నిజామ్ కాలేజ్ బస్ స్టాప్)

సమయం : ఉ॥ 11.00లకు ప్రారంభము

* రైతులను, చేతివృత్తి దారులను వడ్డీవ్యాపారుల కబంధ హస్తాలలోకి నెట్టుటకు
* జిల్లా సహకార కేంద్ర బ్యాంకులను, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలను ప్రవేటు ఆర్థిక సంస్థల అధీనముచేయుటకు.
* సహకార వ్యవస్థ గొంతునులిమి ప్రవేటు పరముచేయుటకు చట్టపరముగా మార్పులు చేయాలాని కోరుతు కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలను కోరుతున్న చర్యలను కేంద్రప్రభుత్వము విరమించుకోవాలని.
* ఈ విషయాలు కాంగ్రెస్ ప్లీనరీ దృష్టికి తేవడానికి సహకార సంరక్షణ సమితి రాష్ట్ర కన్వీనింగ్ కమిటి కన్వీనర్ సంభారపు భూమయ్య జనవరి 22-23 తేదిలలో "సత్యాగ్రహము" చేయుటకు నిర్ణయించారు.

బ్యాంకింగ్ రంగములో "నిరర్థక ఆస్తుల" నిర్ధారణతో సంస్కరణలు ప్రవేశపెట్టడము ద్వారా, వాటి ఉనికి ప్రశ్నార్థకముగా మారడముచే ప్రభుత్వాలు వాణిజ్య, గ్రామీణ, మరియు ప్రవేటు భాగస్వామ్యము గల ఆర్థిక సంస్థలకు రూ॥ 45వేలకోట్ల మేరకు ఆర్థిక సాయంచేసింది. అదేరకంగా సహకార బ్యాంకులకు కూడా యివ్వాలని కపూర్ కమిటీ (1999), జాయింట్ కమిటీ (2001) మరియు వైద్యనాథన్ కమిటీ (2004)లు సూచించగా, అందుకు, సహకార వ్యవస్థ గొంతునులిమి సహకార సంఘాలను వడ్డీ వ్యాపారుల కబంధహస్తాలలోనికి మరియు జిల్లా, రాష్ట్ర స్థాయి సంఘాలను ప్రవేటు, బహుళ జాతి ఆర్థిక సంస్థల పరము చేయుటకు చట్టపరంగా మార్పులు తీసుకువస్తేనే రూ॥ 13000వేల కోట్లు రాష్ట్రాలకు విడుదలచేస్తామని కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వలను కోరుతున్నది. ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వము ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారి చేసి కేంద్ర ప్రభుత్వముతో అవగాహన ఒప్పందము చేసుకోవాలని కోరుతున్నది.

ఈ చర్యలకు వ్యతిరేకముగా సహకార నాయకులు, అన్ని రాజకీయ పార్టీలు స్పందించి రైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల కబంధహస్తాలలోకి పోకుండ మరియు సహకార సంస్థలను కాపాడాలని సహకార సంరక్షణ సమితి విజ్ఞప్తి చేస్తున్నది.

సహకార ఉద్యమ సేవలో

(సంభారపు భూమయ్య)
కన్వీనర్, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ
సహకార సంరక్షణ సమితి

Scanned by CamScanner